# బంగారుబొమ్మ

తిమ్మనచర్ల రఘువేంద్రరావు




సాయంత్రం హరించిపోతూ ఉంది - రాత్రి అవుతుందనగా ఆకాశం ముస్తాబవుతోంది. వెన్నెల రేఖలు, చుక్కల తళుక్కులు అంబరాన్ని అపురూప సౌందర్యవతిగా తీర్చిదిద్దటానికి ప్రయత్నాలు ప్రారంభించాయి.

నా చూపు ఆకాశం వైపు....

నా ఆశలు, ఆశయాలు ఆ దృక్కుల వెంట, గగన మార్గం వైపు

నేను నిలుచున్నది ఎం. ఏ. డిగ్రీ మీద. ఆ డిగ్రీ నన్నెక్కడికీ తీసుకు వెళ్ళదని తెలుసు. అది నావకాదు. పోనీ జీవిత నౌకను నడపగలిగిన చుక్కాని అసలే కాదు.

అది నిస్సహాయ, నీరవస్థితి.

నేను ఆశలు పెంచుకోలేదు.

అలా అని ఆశయాలు తుంచుకోలేదు.

ఒకడ కలిగిన జీవితం.

నిర్భాగ్యులకు కొంత వరకూ సాను భూతి చూపగలిగే సామర్థ్యం. ఇవీ కోరు కున్న వరాలు.

ఆ సాయంత్రం అలా వినీల గగనం కేసి చూస్తూ నుంచునాను, డాబామీద.

ఇంతలో పసిడి వాసనలు.

ఒక బంగారు బొమ్మ అలా నడుస్తూ నా వైపు రావటం గమనించాను.

నా మనస్సు ప్రశాంతిని కోల్పోయింది.

అశాంతికి నిలయమైంది.

ఆ కాంచన శిల్పం నన్ను చూసి నవ్వు తోంది.

ఆ నవ్వు నా హృదయంలో శల్యంలా గుచ్చు కుంది.

ఆ నవ్వు అర్థం నాకు తెలుసు.

నా అల్పత్వాన్ని, నా లేమిని, నా నిస్సహాయ స్థితిని గుర్తు చేసి నవ్వింది.

ఆ హాసం పరిహాసంతో కూడింది.

"ఏమిటి చూస్తున్నావ్" అంది ఆ బొమ్మ,

"ఆకాశాన్ని"

"ఎందుకు"

"అందంగా ఉంది"

"నా కంటేనా" గర్వం ఆ శిల్పం కళ్ళల్లో.

ఆ కళ్ళల్లోకి చూడ లేక పోయాను.

అంత వెలుగును చూసే శక్తి నాకు లేదు.

ఆ గర్వం ఇంకో చోట ప్రకాశించదు.

ఆ బొమ్మకు గర్వం అందాన్నివ్వటం నా కాశ్చర్యాన్ని కలిగించింది.

అప్పటికే వెన్నెల.

పరచిన పువ్వుల దొంతర్లలా, విరజిమ్మ బడిన క్షీరంలా.....

ఆ క్షీరంమధ్య నిలబడ్డ అమ్మాయ్ కన్య కాదు ఆ బొమ్మ.

అప్పటికి నా పాలిటి విషకన్య.

నాలో సముద్రపు అలల్ని సృష్టించింది.

మండుకున్న అగ్నిని ఓసికొల్పింది.

నాకంటే అందంగా ఏముందని ధీమాగా ప్రశ్నించిన ఆ సుందర శిల్పం మాటలకు నేనేమని జవాబు చెప్పను.

అచేతనంగా నుంచున్న నన్ను చూసి మరోసారి ఆ బొమ్మ మువ్వల రవళిలా నవ్వు సవ్వడిని వినిపించింది.

"నువ్వెప్పుడయినా యామినీ కృష్ణ మూర్తి నృత్యం చూశావా"

"లేదు" అన్నాను.

"రవిశంకర్ సితారు వాద్యం విన్నావా?"

"పర్వీన్ సుల్తానా గానం"

ఇవన్నీ రేడియోలో విన్నానని చెబితే నవ్వుతుందని మౌనం వహించాను.

"పతీ, డబ్బు లేక పోవటంవల్ల సౌందర్యానికీ, సౌభాగ్యనికీ నోచుకోని నీలాంటి వాళ్ళంటే నాకు జాలి" అంది.

ఇది నా మీద ఆ సువర్ణ ప్రతిమ చేసిన మెరపు దాడి. భరించలేక పోయాను.

జీవితంలో రసాస్వాదన చెయ్యక పోవటం రసజ్ఞత లేక కాదు. లేమి.

లీనా ఉదాసీనపు చూపులకు భరించే శక్తిలేక జవాబు చెప్పలేదు.

ఐశ్వర్యం లేనివార్ని కాస్తకూడా గౌరవించరు.

ఇదా లీనా నాకు చెప్పాలనుకున్న పాఠం! మనిషిని మనిషిగా నిలపటానికి ఇంకేమీ లేదా?

ఇన్నేళ్ళు మద్రాసులో చదుకుని డిగ్రీ

తీసుకుని వచ్చిన లీనా ఇలా మాట్లాడడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

ఉండటానికి ఓ స్వంత ఇల్లు, చేతిలో ఎం. ఎ. డిగ్రీ ఇదీ నా పరిస్థితి.

"లోకంలోని సౌందర్యం, సౌఖ్యం నీకు కావాలంటే డబ్బుండాలి. నిన్నే సుందర మైన స్త్రీ వరిస్తుంది? సౌందర్య శూన్య మైన జీవితం ఎలా గడుపుతావు."

అది వెన్నెలే అయినా స్పష్టంగా ఆమె కళ్ళల్లోకి చూడలేకపోయాను. ఏదో భీతి.

యవ్వనం, విపరీతమైన తన శక్తిని, అందులోను సౌందర్య శక్తిని ప్రదర్శించ టానికి లీనాను ఎన్నుకుంది.

దూరాన రైలు వెళుతోంది, తీవ్రమైన శబ్దంచేస్తూ, అలా రైలు వేగంగా వెళు తుంటే నాకు కావలసిన వాళ్ళెవరో అందులో ప్రయాణిస్తున్నట్టు ఒక విచిత్ర మైన అనుభూతి.

ఈ అనుభూతిలోని ఆంతర్యం ఏమిటో?

లీనా కదిలింది.

అపరంజి బొమ్మలోని కదలికలు ఎలా వర్ణించటం, లీనా ప్రముఖ వాణిజ్య వేత్త రామనాథం కూతురు, మా ఇంటికి ఎదురుగా ఉన్న బంగళాలో ఉంటున్నారు. ఆ కుబేరుడి కూతురు లీనా. నా చిన్ననాటి స్నేహితురాలు. అయితే పై చదువులకు మద్రాసు వెళ్ళింది. బి. యే. పట్టా పుచ్చు కుని వచ్చింది. చిన్న తనంలో ఈ సంపద అంతరం ఇద్దరి మధ్యా ఉండేది కాదు. మద్రాసులో చదువుకుని వచ్చాక లీనా మనో స్థితి ఇది.

ఐశ్వర్యం అగ్ని లాంటిది. తాకటానికి ప్రయత్నిస్తే కొందరి చేతులు కాలి పోతాయ్. మరి కొందరికి చల్లగా తగిలి వశమౌతుంది.

లీనా తన చుట్టు నిప్పు తెరల్ని నిర్మించు కుంది.

లీనా వచ్చి వారం రోజులయింది.

ఆ సాయంత్రం డబ్బు విలువను గురించి నాకు ఉపన్యాసం ఇచ్చింది. కానీ లీనా చెప్పిన సంగతులు ఏ ఆర్థిక శాస్త్రంలోనూ లేవు. వయసు, సంపద లీనా వైఖరినే మార్చివేశాయ్.

ఆలోచిస్తూ నిలబడ్డాను.

"వస్తాను" అంటూ డాబా మెట్లుదిగి కిందకు వెళ్ళింది.

లీనా నడుస్తుంటే చూశాను ఆ నడ కలో హుందా ఉంది. మత్తు ఉంది రాజ్యా లేలగల రాణికున్న శక్తి ఉన్నది.

ఇవన్నీ ప్రదర్శించటానికి నన్ను వెతు క్కుందా? తన గొప్పతనం, ఆధిక్యతా భావం చూపించటానికి.

ఈ ప్రవర్తన నన్ను దెబ్బతీసినమాట నిజమే

సంపదను మాత్రమే గౌరవించని వాడిని. ఈ సంగతి లీనా తండ్రి రామ నాధం గారికి తెలుసు. నేనంటే అభిమానం ఉన్నవాడు.


ఎన్నోసార్లు ఇద్దరం అనేక విషయాలు చర్చించేవాళ్ళం. వాదించుకునే వాళ్ళం. నేను కోరితే రామనాధంగారు నాకు ఉద్యోగం ఇవ్వగలరు. ఇన్నిరోజులు అతణ్ణి నాతో సమానంగా చూసినవాడిని. అతని దగ్గర ఉద్యోగమా? ఈ ఊహ నాకు ఎందుకు కలిగిందో చెప్పలేను.

లీనా శరీరంలోని ప్రతి అణువూ సంప దతో పెరిగింది. డబ్బు కొంత సంస్కారపు గుబాళింపు నిచ్చినమాట నిజమే.

లీనా ఎప్పుడయినా ఆదర్శాలను గురించో మాట్లాడుతుందేమోనని ఎదురు చూశాను. కనీసం ఆ అవధిలో లీనాను నాకంటే ఎన్నోరెట్లు తక్కువగా నిరూ పించవచ్చు. ఆ అవకాశం రాలేదు. అన్ని అందాలు, సౌఖ్యాలు డబ్బు మాత్రమే ఇవ్వగలదన్న భ్రమలో లీనా ఉండి పోయింది.

లీనాను జయించాలి. విజ్ఞానానికి ఐశ్వ ర్యం తోడయి నా వ్యక్తిత్వం ప్రకాశిం చాలి.

నాకప్పుడు బంగార్రాజు జ్ఞాపకం




వచ్చేడు. వాడు డబ్బున్నవాడు.

నన్ను డబ్బుగల వాడిని చేస్తానన్నాడు ఎన్నో సార్లు. నేను నవ్వి ఊరుకున్నాను.

కానీ లీనా ఆ రాత్రి నన్ను జ్వలింప చేసింది. డబ్బిచ్చే అనుభవాల దొంతరలమీద నిలబడి లీనాను ధిక్కరించాలన్న ఆక్రోశం నాలో ఎందుకు కలిగిందో చెప్పలేను.

ఆ రోజు రాత్రి పది గంటలకు బంగారాజు ఇంటికి వెళ్ళాను. రాజ భవనం లాటి వాడి ఇల్లు నన్ను ఆహ్వానించింది. ఎన్నో సార్లు ఆ ఇంటికి వెళ్లాను కానీ ఆ ఇల్లు కొత్తగా కనిపించింది. ఇంద్రసభలో శచీంద్రుడిలా కొలువు దీర్చి ఉన్నాడు. చుట్టూ నలుగురు స్నేహితులు కుర్చీల్లో కూచుని ఉన్నారు. వాడు సోఫా మీద ఆసీను డయ్యాడు.

ఎదురుగ్గా టీ పాయ్ మీద రక రకాల మద్యాలు-ఆ గదిలోకి అడుగు పెట్టాను.

స్నేహితులందరూ ఆశ్చర్య పడ్డారు, వాళ్ళంతా డబ్బున్న వాళ్ళే. ఎం. ఎ. లో సహాధ్యాయులు. నేను రాసిక నోట్సులు పట్టుకెళ్ళి చదివి థర్డ్ క్లాసులో పాసయ్యారు. తండ్రుల ఆస్తులకు వారసులయ్యారు. నా మీద గురుభావం ఉన్న వాళ్ళు.

బంగారాజు రాజయితే, నేను మంత్రిని.

కానీ వాళ్ళ మధు సేవల్లో, మగువ వేటల్లో పాల్గొనే వాడిని కాదు, అందుకని బాధపడే వారు. నా ఋణం ఎలా గయినా తీర్చుకోవాలనే ఉబలాటం ఉన్న వాళ్ళు

"రాజ పురోహితా, రా రమ్మ". అన్నాడు రాజు నాటకంలో లాగా.

అది వాళ్లు ముద్దుగా నాకు ఇచ్చిన బిరుదు.

"ఈ పురోహితుడెందు కొచ్చాడు మన విలాస గృహానికి" రాజు ప్రశ్న.

"అవును మన గాన పాన మందిరంలోకి" అన్నారు మిగిలిన నలుగురూ.

"ఒరేయ్ బంగారం నేను కూడా తాగాలి" అన్నాను.

"గురూ" ఆశ్చర్యాన్ని ప్రకటించాడు.

"అవున్రా, డబ్బిచ్చే సౌఖ్యాలను నన్ను కూడా రుచి చూడనీ" అన్నాను గంభీరంగా.

బంగారాజు ఆనందానికి అవధులు లేవు.

ఓ పెగ్ అందించాడు.

నెమ్మదిగాపుచ్చుకున్నాను.

"గురూ ఈ ద్రవం ఎక్కడిది, ఎప్పుడు తయారయిందో కాని నువ్వు తాగటం వల్ల పవిత్రమైంది. అది ధాని అదృష్టం"

మరో పెగ్ అందించాడు.

కొద్దిగా మత్తు.

"బంగారం, నేను డబ్బు తాగాను కదూ" అన్నాను ముద్దుగా.

వాడు సంతోషించాడు. ఆనందించాడు నా మాటలు వేద వాక్యాలుగా తోచాయ్.

"చిత్తం" అన్నాడు సేవకుడిలా.

ఒక డబ్బు కలవాడు నాకు సేవకుడు.

"ఒరేయ్ రోజూ ఈ డబ్బు చూపించే సౌఖ్యాలు, చమత్కారాలూ నాక్కావాలి."

నా కళ్ళల్లోని ఎర్రని జీరల్లో వాడికి శాసనం కనిపించింది.

"నువ్వు రాజ పురోహితుడివి. నీ ఆజ్ఞ కాదనను. అది నా విధి."

మిగిలిన నలుగురూ అవునన్నారు.

నన్ను కావిలించు కున్నారు.

"గురూ ఇన్ని రోజులూ నేను పాపాలు చేస్తున్నానని తెగ భయపడి పోయాను. ఈపని నువ్వు కూడా చేస్తున్నావంటే తప్పకుండా ఇది పవిత్ర మయినదే."

బంగార్రాజు కావిలింతను బలవంతాన వదిలించు కున్నాను.

బయటికి వచ్చాం.

కారులో కూచున్నాం.

బంగార్రాజు కారు నడుపుతున్నాడు?

వాటి మత్తుకాస్త దిగింది.

గురూ కల్యాణి దగ్గిరికా"

[illegible]డు వసంత్.

"కాదు రీటా"

"ఖరీదెక్కువ"

నా"మన వాడు రాజు పురోహితుడు. గుర్తించుకో"

"అవును మొదటి సారి డబ్బు ఎలాంటి ఆడదాన్ని కోంటుందో, అంటే రీటానే కావాలి" అన్నాడు వసంత్. గుజరాతీ వాడు. వ్యాపారి.

ఇవన్నీ వింటూ కూచున్నాను.

ఓసా నన్నవ మానిస్తుందా?

డబ్బు ఇచ్చే సౌఖ్యంతో నా శరీరాన్ని ప్రకాశింప చేసు కుంటాను.

చక్కటి రోడ్డు మీద వెళుతోంది. కారు. దీపాల తోరణాలు. నగరం అంద మయిన ఆడదానిలా ఉంది. డబ్బును, డబ్బున్న వాళ్ళను శాసించే అధికారం ఆ రాత్రి సంపాయించాను.

నా సౌఖ్య యాత్రలో ఇదొక మజిలీ.

"ఒరేయ్ ఒంగారూ రేపట్నించే నేను డబ్బు కలవాడిని కావాలి"

"నువ్వే వద్దన్నావ్. డబ్బున్న వాళ్ళను చీదరించుకున్నావ్. ఒరేయ్ గురూ నేను తలచు కుంటే నిన్ను లక్షాధి కారిని చెయ్య గలనురా. ఇది నా ప్రతిజ్ఞ"

మిగిలిన నలుగురూ "నీ ప్రతిజ్ఞకు మా సాయం" అన్నారు.

ఓ భవంతి ముందు కారు ఆగింది.

""హలో బంగారం", అంటూ ఓ యువకుడు వచ్చాడు.

అందరం హాల్లోకి వెళ్లాం.

"రీటా ఉందా"

"ఎందు కుండదూ. నువ్వు కబురం పావ్‌గా"

"ఈ రోజు రీటా మొగుడు 'మా గురుడు.'"

అతను వంగి సలాం చేశాడు.

హాల్లో కూచున్నాం, మెత్తని సోఫాల మీద.

మెట్లు దిగుతూ వచ్చింది రీటా.

అటు చూశాను,

డబ్బును శాసించగల మరో మనిషి.

మధ్య ఆశియా నుండి వచ్చిన ఉమర్ ఖయ్యాం సఖిలా ఉంది.

ఆమె అందాన్ని వర్ణించటం అసాధ్యం.

"ఈ రాత్రికి నీ మిత్రుడు" నన్ను చూపించాడు రాజు.

ఆమె కళ్ళెగర వేసింది.

బంగార్రాజూ, మిత్రులూ వెళ్ళి

పోయారు. వెళుతూ రాజు నా చేతికి ఓ చెక్ పుస్తకం అందించాడు.

"ఇది నీదే" అన్నాడు.

రేపటి నుంచి వాడి వ్యాపారంలో భాగస్తుడిని.

నేను రీటా వెనుక, మెట్లెక్కి పైకి వెళ్లాను.

ఆ రాత్రి డబ్బిచ్చే మరో సౌఖ్యం నా తనువులు పరవశింప చేసింది.

పొద్దున్నే ఇల్లు చేరాను.

నా మదిలో శీనా మెదుల్తూనే ఉంది.

దార్లో డబ్బు లేనివాళ్లు కనిపించారు.

శీనా దృష్టితో వాళ్ళను చూశాను.

"రాత్రి ఎక్కడకు వెళ్ళావ్" అంది అమ్మ

"బంగార్రాజు దగ్గరకు" అని జవాబిచ్చి ఆమె వైపు చూశాను. ఆమె కళ్ళల్లో విషాదం.

"రాత్రి ప్రమాదం జరిగింది. శీనా అగరొత్తు అంటిస్తుంటే చీర అంటుకుంది. మొహం సగ భాగం, చేతులూ కాలాయ్. ఇంట్లో ఉంది. పెద్ద డాక్టర్లు ఇంటికే వచ్చి చూశారు" అంది.

నా జవసత్వాలు ఉడిగినట్లు అనుభూతిని చెందాను.

శీనా ఇంటికి పరుగెత్తాను,

హాల్లో రామనాథం గారు కూచుని ఉన్నారు.

"బాబూ లక్ష్మి పతీ" అన్నాడు.

"శీనా" అన్నాను. నా కంఠ స్వరంలో వణుకు, మేడ మీద గది వైపు చేయి చూపించాడు.

మెట్లమీదుగా పరుగెత్తి శీనా గది చేరాను.

తెల్లటి స్వచ్ఛమయిన పడక మీద శీనా పడుకుని ఉంది తలకు, చేతులకు తెల్లటి బట్ట చుట్టారు.

"శీనా" దగ్గరకు వెళ్ళాను

కళ్ళెత్తి చూసింది.

చిత్రంగా నవ్వింది.

## కారణం

భిక్షువు
కడుపులోని
ఆకలి బాకలి
ప్రేవులను
పిండుతున్నాడు!
అందుకే
కన్నుల్లోంచి
నీళ్ళు

కందాళై రాఘవాచార్య

"పతీ, నిన్న సాయంత్రం"

"శీనా రాత్రి నేను ఇంట్లో లేను."

"ఎక్కడికెళ్ళావ్"

"డబ్బు ఇచ్చేసౌఖ్యాన్నందుకోవటానికి"

శీనా విషాదంగా నవ్వింది.

"ఎంత డబ్బు ఖర్చు పెట్టినా నా తొలి రూపం రాదని డాక్టర్లు చెప్పారు. ఏ డబ్బునయితే అంతగా గౌరవించానో అది నన్ను మోసగిస్తోంది."

"శీనా—డబ్బు మనుష్యుల్నెప్పుడూ మోసగిస్తూనే ఉంటుంది" అన్నాను. నేను మోసపోయి ఓడిపోయిన గత రాత్రిని తలచుకుంటూ.

డబ్బు ఇచ్చేది మత్తు, మదం.

"ఇప్పుడు నన్నూ, నా ఐశ్వర్యాన్నీ మనుష్యులు అసహ్యించుకుంటారు కదూ", అందిదీనంగా.

"శీనా" ఆమె చేతుల్ని నా చేతుల్లోకి తీసుకున్నాను.

"నువ్విలా అయ్యావని, నిన్ను తాకే ధైర్యం తెచ్చుకున్నానని అనుకుంటున్నావా" అన్నాను.

"పతీ" ఆమె మొహాన్ని నా చేతుల్లో దాచుకుంది. ఆ పిలుపులో నాకు ఎన్నో అర్థాలు గోచరించాయ్. ■